జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల, ఆగస్టు 6: జిల్లా కేంద్రంలోని జర్నలిస్టుల సమస్యలను పార్టీలకతీతంగా పరిష్కరించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పేర్కొన్నారు. తమకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద జర్నలిస్టులు చేపట్టిన నిరసన దీక్షకు మంగళవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జడ్పీ మాజీ చైర్పర్సన్ దావ వసంత-సురేశ్, మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడారు. దీక్షలో బీఆర్ఎస్ రాయికల్ మండల మహిళా అధ్యక్షురాలు స్పందన, రాయికల్ పట్టణాధ్యక్షుడు అనిల్, కౌన్సిలర్లు శివకేసరి బాబు, శ్రీధర్ రెడ్డి, కన్నాక మహేందర్, మహేశ్ గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వర్ రావు, వైస్ చైర్మన్లు ఆసిఫ్, బర్కం మల్లేశ్, మాజీ సర్పంచులు బుర్ర ప్రవీణ్ గౌడ్, గంగారాం, మల్లారెడ్డి, నాయకులు సాగర్ రావు, శీలం ప్రవీణ్, సురేందర్ నాయక్, వెంకటేశ్వర్ రావు, పడిగెల గంగారెడ్డి, దయ్యాల మల్లారెడ్డి, తుమ్మ గంగాధర్, తాండ్ర సుధీర్, రిజ్వాన్, సదానందం, నక్క గంగాధర్, పూదరి శ్రీనివాస్, బాలే చందు, ప్రణయ్, ప్రతాప్, భగవాన్ రాజ్, మనోజ్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు వర్ష సూచన

జగిత్యాల, ఆగస్టు 6: జిల్లాలో రాబోయే ఐదు రోజుల్లో మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. 7, 8వ తేదీన ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

కొడిమ్యాల: చిన్నారులకు అన్నప్రాసన్న చేస్తున్న ఐసీడీఎస్ సూపర్వైజర్

జగిత్యాల రూరల్/సారంగాపూర్/ కొడిమ్యాల/కోరుట్ల రూరల్/ మల్యాల, ఆగస్టు 6: జగిత్యాల పట్టణంలోని ఒకటో వార్డులో గల అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ కవితారాణి, అంగన్వాడీ టీచర్లు కళావతి, నీలవేణి, దయమతి, అరుణ, జయమాల, అంజలి, యతేశ్వరి, శివప్రియ, రామలక్ష్మి, రజినీ, భాగ్య, మమత పాల్గొన్నారు. సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లి, బీర్పూర్ మండలం చిత్రవేణి గూడెం, తదితర గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ సూపర్వైజర్ లత, ఎంఈవో భీమయ్య, మాజీ సర్పంచ్ సుగుణ-మారుతి, అంగన్వాడీ టీచర్లు, కార్యదర్శులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. కొడిమ్యాల మండలం నల్లగొండలోని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అన్నప్రసన్న చేయించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సుధారాణి, అంగన్వాడీ టీచర్లు నాగేంద్ర, సంఘశీల పాల్గొన్నారు. కోరుట్ల మండలం గుమ్లాపూర్లో ఐసీడీఎస్ సూపర్వైజర్ షమీమ్ సుల్తానా, అంగన్వాడీ టీచర్లు విజయలత, జల పాల్గొన్నారు. మల్యాల మండలం ముత్యంపేటలోని అంగన్వాడీ కేంద్రాల్లో జిల్లా సంక్షేమాధికారి నరేశ్, ఎంపీడీవో స్వాతి, ఐసీడీఎస్ సూపర్వైజర్ గాజుల పవిత్ర, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

జగిత్యాల: పట్టణంలో జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు

జగిత్యాల: కలెక్టరేట్లో జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్, అధికారులు

మెట్పల్లి: పట్టణంలో జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

ఘనంగా జయశంకర్ సర్ జయంతి

- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు

జగిత్యాల (నమస్తే తెలంగాణ)/జగిత్యాల/టవర్ సర్కిల్/కలెక్టరేట్/మెట్పల్లి/మెట్పల్లి రూరల్/ఇబ్రహీంపట్నం/రాయికల్/కొడిమ్యాల/కోరుట్ల/కోరుట్ల రూరల్/వెల్గటూర్/మల్లాపూర్/సారంగాపూర్/మేడిపల్లి/కథలాపూర్, ఆగస్టు 6: జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. కాగా, జగిత్యాలలోని పభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జయశంకర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ కలువకుంట రామకృష్ణ పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య, అధ్యాపకులు డాక్టర్ ప్రమోద కుమార్, డాక్టర్ శ్రీలత, మల్లికార్జున్, రహీం, వాసవి, రామచంద్రం, జమున, జోత్స్న, సునీత, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీలత పాల్గొన్నారు. పట్టణంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జయశంకర్ చిత్రటానికి కలెక్టర్ సత్యప్రసాద్ పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కరీంనగర్ రహదారిపై ఉన్న జయశంకర్ విగ్రహానికి కలెక్టర్, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, గౌతమ్ రెడ్డి, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ అధికారులు సాయిబాబా, రాజ్కుమార్, డీపీవో రఘు వరన్, సీపీవో పూర్ణచందర్, ఆర్డీవో శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలనాధికారి హన్మంతురావు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్కేఎన్ఆర్ కళాశాలలో నిర్వహించి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్, అధ్యాపకులు రాజు, సాయి మధుకర్, గోవర్ధన్, శ్రీనివాస్, లైబ్రేరియన్ సురేందర్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి ఏఆర్ అడిషనల్ ఎస్పీ భీంరావు, ఏవో శశికళ, ఏఆర్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, వేణు, ఆర్ఎస్ఐలు, డీపీవో, పోలీసు సిబ్బంది పూల మాలలు వేసి నివాళులర్పించారు. మెట్పల్లి మండలంలో పంచాయతీ కార్యదర్శులు ప్రశాంత్, నిజామొద్దీన్, నాయకులు పుల్ల జగన్గౌడ్, బోగ గంగాధర్, డాకూరి వెంకటేశ్, కొమ్ము రవీందర్, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం తహసీల్, మండల పరిషత్ కార్యాలయాల్లో తహసీల్దార్ ప్రసాద్, ఎంపీవో చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. రాయికల్ మండలంలో జయశంకర్ చిత్రపటానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల, తహసీల్, మండల పరిషత్ కార్యాలయాల్లో జయశంకర్ చిత్రపటానికి తహసీల్దార్ రాజమణి, ఎంపీడీవో ఇనుగొండ స్వరూప, ఎంపీవో వాసవి, ఇన్చార్జి ప్రిన్సిపాల్ వేణు, తిరుపతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోరుట్ల ప్రభుత్వ దవాఖానలో జయశంకర్ చిత్రపటానికి సూపరింటెండెంట్ సునీతారాణి, శ్రీనివాస్, గంగాధర్, సిబ్బంది మల్లికార్జున్, ఉదయ్కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోరుట్ల మండలంలో మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ చక్రధర్, ఎంపీవో కృపాకర్, ఏపీవో మమత, ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం పాల్గొన్నారు. వెల్గటూర్లో జయశంకర్ చిత్రపటానికి విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. సంఘం నాయకులు సంకోజు తిరుమల్, నందయ్య, తొగటి ప్రభాకర్, సుద్దాల రమేశ్, వడుకాపురం తిరుపతి, నస్పూరి నరసింహాచారి, సతీశ్, భూమయ్య, శ్రీధర్, తిప్పర్తి భూమయ్య, ఆనందం పాల్గొన్నారు. మల్లాపూర్ మండలంలో తహసీల్దార్ వీర్సింగ్, ఎంపీడీవో రాజేందర్రెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. మెట్పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జయశంకర్ చిత్రపటానికి ఎన్ఎస్ఎస్ అధికారి వెంకయ్య, ఇన్చార్జి ప్రిన్సిపాల్ దేవన్న, ఉపన్యాసకులు రాజేందర్, మనోజ్కుమార్, గట్టయ్య, శ్రీకాంత్, అంజయ్య తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సారంగాపూర్, బీర్పూర్ మండలాల్లో నిర్వహించిన వేడుకల్లో ఎంపీవో రామకృష్ణ రాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. మేడిపల్లి, భీమారం మండల కేంద్రాల్లో జయశంకర్ చిత్రపటానికి డీఎల్పీవో శంకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పద్మావతి, తహసీల్దార్లు వసంత, రవికిరణ్, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలం భూషణరావుపేట సహకార సంఘంలో జయశంకర్ చిత్రపటానికి మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొత్తపెల్లి శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, తీట్ల శంకర్, అల్లె సంతోష్, జనార్దన్ రెడ్డి, గడ్డం శేఖర్రెడ్డి, ముస్కు శ్రీనివాస్, గంగారెడ్డి, కృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ సేవలు అభినందనీయం

జగిత్యాల, ఆగస్టు 6: జయశంకర్ సర్ సేవలు అభినందనీయమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పేర్కొన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా జగిత్యాలలోని ఆయన విగ్రహానికి విద్యాసాగర్ రావుతో పాటు జడ్పీ మాజీ చైర్పర్సన్ దావ వసంత, మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ రాయికల్ మండల మహిళా అధ్యక్షురాలు స్పందన, రాయికల్ పట్టణాధ్యక్షుడు అనిల్, కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, శివకేసరి బాబు, శ్రీధర్ రెడ్డి, కన్నాక మహేందర్, మహేశ్ గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వర్ రావు, వైస్ చైర్మన్ ఆసిఫ్, మాజీ ఎంపీటీసీ నాగరాజు, మాజీ సర్పంచులు ప్రవీణ్ గౌడ్, మల్లారెడ్డి, గంగారాం, నాయకులు సాగర్ రావు, సురేందర్ నాయక్, ప్రవీణ్, వెంకటేశ్వర్ రావు, దామోదర్ రావు, మల్లారెడ్డి, గంగాధర్, అమీన్ బాయ్, గంగాధర్, శంకర్, శ్రీనివాస్, చందు, నరేశ్, ప్రణయ్, ప్రతాప్, భరత్, మనోజ్, సన్నీ పాల్గొన్నారు.

కొనసాగిన స్వచ్ఛదనం-పచ్చదనం

మెట్పల్లి/సారంగాపూర్/కోరుట్ల/మేడిపల్లి/మల్యాల, ఆగస్టు 6: జిల్లా వ్యాప్తంగా మంగళవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం రెండో రోజు కొనసాగింది. కాగా, మెట్పల్లి పట్టణంలోని మంచినీటి ట్యాంకులను మున్సిపల్ కమిషనర్ మోహన్ శుభ్రం చేయించారు. ఆయన వెంట డీఈ నాగేశ్వర్రావు, ఆర్ఐ అక్షయ్కుమార్, శానిటరీ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్ తదితరులున్నారు. సారంగాపూర్, బీర్పూర్ మండలాల్లో ఎంపీడీవో లచ్చాలు, ఎంపీవోలు రామకృష్ణరాజు, శశికుమార్, విద్యాధికారి భీమయ్య, గ్రామ ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలో మున్సిపల్ అధ్యక్షురాలు అన్నం లావణ్య, ఉపాధ్యక్షుడు గడ్డమీది పవన్, కమిషనర్ తిరుపతి, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. భీమారం మండలం మన్నెగూడెం విద్యుత్ సబ్స్టేషన్ ఆవరణలో విద్యుత్ సిబ్బందితో కలిసి ట్రాన్స్కో మెట్పల్లి డీఈ తిరుపతి మొక్కలు నాటారు. కోరుట్ల రూరల్ ట్రాన్స్కో ఏడీఈ రఘుపతి, ఏఈలు రామ్మోహన్రావు, విశ్వతేజ, నవీన్, ఎస్ఈలు హరిప్రసాద్, ప్రవీణ్, రాజశేఖర్, సతీశ్, సిబ్బంది పాల్గొన్నారు. మల్యాలలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో అదనపు కలెక్టర్ రాంబాబు సివిల్ సప్లయ్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఎంపీడీవో స్వాతి, ఎంపీవో ప్రవీణ్, తహసీల్దార్ మునీందర్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వగ్రామానికి వలసజీవి మృతదేహం

కథలాపూర్, ఆగస్టు 6: కథలాపూర్ మండలం తాండ్రాల గ్రామానికి చెందిన కొమిరెల్లి గంగారెడ్డి(48) సౌదీ అరేబియాలో అనారోగ్యంతో గత నెల 7న మృతిచెందాడు. కాగా, మంగళవారం మృతదేహం ఇంటికి చేరింది. దీంతో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. గంగారెడ్డికి భార్య రాధ, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కాగా, గంగారెడ్డి చితికి పెద్దకూతురు సంగీత నిప్పు పట్టడంతో గ్రామస్తులను కలచివేసింది.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

మెట్పల్లి, ఆగస్టు 6: గంజాయి తరలిస్తున్న మెట్పల్లి పట్టణానికి చెందిన ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయంలో డీఎస్పీ ఉమామహేశ్వర్రావు నిందితుల అరెస్టు చూపి, వివరాలు వెల్లడించారు. మంగళవారం ఉదయం స్థానిక ఎస్ఐ చిరంజీవి నేతృత్వంలో సిబ్బంది వెంకట్రావుపేటలోని గౌతమ్ పెట్రోల్ బంక్ సమీపంలో 63వ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలు చేపట్టారు. బైక్పై వస్తున్న ఇద్దరు యువకులు గమనించి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు పట్టుకుని విచారించగా గంజాయి రవాణా చేస్తున్నట్లు తేలింది. మెట్పల్లి పట్టణంలోని దీన్దయాళ్నగర్కు చెందిన మంగిని దేవనర్సయ్య, దుబ్బవాడకు చెందిన కోరె రాజుగా గుర్తించారు. ఇద్దరిని అరెస్టు చేసి, 100 గ్రాముల గంజాయి, రెండు సెల్ఫోన్లు, బైక్ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి మెజిస్ట్రేట్ ఆదేశాలతో జ్యుడీషియల్ రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. కాగా, దేవనర్సయ్యపై ఇప్పటికే 22 కేసులు ఉండగా, అందులో 20 కేసులు దొంగతనానికి సంబంధించినవేని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జి సీఐ సురేశ్బాబు, ఎస్ఐ చిరంజీవి పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

వెల్గటూర్, ఆగస్టు 6: కాంగ్రెస్ ఎన్నికల ముందు దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు కాసిపేట శివాజీ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఎండపల్లి తహసీల్దార్ రవికాంత్కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నరేశ్, అంజయ్య, రాంబాబు, హనుమంతరావు, రవి, నరేశ్, సంతోశ్, అశోక్, జగన్ మోహన్రెడ్డి, వెంకటేశ్, రంజిత్, నాగరాజు, అజయ్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన

సారంగాపూర్, ఆగస్టు 6: బీర్పూర్ శివారులోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను మంగళవారం ధర్మపురి ఆలయ ఈవో, ఆలయ ఇన్చార్జి సంకటాల శ్రీనివాస్ పరిశీలించారు. అలాగే, ఆలయంలో జూనియర్ అసిస్టెంట్గా పని చేస్తున్న రాజయ్య బదిలీపై కోటిలింగాల ఆలయానికి వెళ్తున్నారు. కాగా, ఆలయ ఆవరణలో రాజయ్యను ఆలయ అధికారులు, అర్చకులు సన్మానించారు. కార్యక్రమంలో అల్వాల శ్రీనివాస్, పెద్ద సంతోష్ కుమార్, మధుకుమార్, చిన్న సంతోష్ కుమార్, రాజయ్య, వెంకటేశ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మేడిపల్లి/కథలాపూర్, ఆగస్టు 6: భీమారం మండలం పసునూర్ మాజీ సర్పంచ్ మాలోతు సాలవ్వ, రాజలింగంపేటలో చొప్పరి మల్లేశం, గోవిందారంలో మిద్దె అనిల్, కథలాపూర్ మండలం గంభీర్పూర్లో జవ్వాజి కాశవ్వ, చిలివేరి నారాయణ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబసభ్యులను మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ భీమారం, మేడిపల్లి మండలాధ్యక్షులు సింగిరెడ్డి నరేశ్రెడ్డి, ఏనుగు రమేశ్రెడ్డి, నాయకులు నీరటి మల్లేశం, గండి నర్సయ్య, పబ్బ శ్రీనివాస్, జవ్వాజి చౌదరి తదితరులున్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

పెగడపల్లి, ఆగస్టు 6: పెగడపల్లి జడ్పీ పాఠశాలలో మంగళవారం నేషనల్ అచీవ్మెంట్ సర్వే అంశంపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం భారతి, ఆర్పీలు షేక్ ఆసీఫ్ అలీ, గోలి రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విప్‌ను కలిసిన మున్నూరుకాపు సంఘం నేతలు

కథలాపూర్, ఆగస్టు 6: తెలంగాణ మున్నూరుకాపు సంఘం అపెక్స్ చైర్మన్గా నియమితులైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను జిల్లా మున్నూరుకాపు సంఘం నేతలు మంగళవారం వేములవాడలో కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు బాదినేని రాజేందర్, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏఈఈగా రామలచ్చక్కపేట వాసి ఎంపిక

మెట్పల్లి రూరల్, ఆగస్టు 6: మెట్పల్లి మండలం రామలచ్చక్కపేటకు చెందిన బొమ్మిడి లక్ష్మీకాంత్ ఆర్ అండ్ బీ శాఖలో సివిల్ విభాగంలో ఏఈఈ ఉద్యోగానికి ఎంపికయ్యారు. లక్ష్మీకాంత్‌ను గ్రామస్తులు అభినందించారు.

జగ్గసాగర్‌లో ప్రబలిన విష జ్వరాలు

మెట్పల్లి రూరల్, ఆగస్టు 6: మెట్పల్లి మండలం జగ్గసాగర్ గ్రామంలో సుమారు 200 మందికి పైగా విష జ్వరాలతో బాధపడుతున్నారు. మండల వైద్యాధికారి అంజిత్రెడ్డి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది జ్వర పీడితులకు ఇంటి వద్దే చికిత్స అందిస్తున్నారు. కొందరు పీహెచ్సీలో, మరికొందరు మెట్పల్లిలోని ప్రభుత్వ దవాఖానతో పాటు ప్రైవేట్ దవాఖానల్లో చికిత్స పొందుతున్నారు.

స్వచ్ఛతపై దృష్టి సారించాలి

కోరుట్ల రూరల్, ఆగస్టు 6: ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ గౌతమ్రెడ్డి పేర్కొన్నారు. నాగులపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. అలాగే, ఆయా గ్రామాల్లో మంచి నీటి ట్యాంకులను శుభ్రపరిచి, పారిశుధ్య పనులతో పాటు శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ కిషన్, ఎంపీవో కృపాకర్, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

జ్వరంతో పారిశుధ్య కార్మికుడి మృతి

రాయికల్, ఆగస్టు 6: మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు దువ్వాక లింగయ్య(56) మంగళవారం జ్వరంతో మృతి చెందాడు. రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న లింగయ్య జగిత్యాలలోని ఓ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

అమరవీరుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి

కోరుట్ల రూరల్, ఆగస్టు 6: పట్టణంలోని ప్రధాన రహదారి జంక్షన్లు, డివైడర్ల మధ్య స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ అమరవీరుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ తిరుపతికి యువజన సంఘం నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పెండం గణేశ్, నాయకులు జాల వినోద్, రుద్ర విఘ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడికి సత్కారం

మల్లాపూర్, ఆగస్టు 6: ఇటీవల ఆర్యవైశ్య మహాసభ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన మైలారం లింబాద్రిని స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు మంగళవారం సన్మానించారు. అలాగే, లైబ్రేరియన్ ఉద్యోగం సాధించిన శృతిని సంఘ సభ్యులు సన్మానించారు.

ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల రూరల్, ఆగస్టు 6: జగిత్యాలకు చెందిన మాజీ జడ్పీటీసీ ముస్కు ఎల్లారెడ్డికి ఇటీవల గొంతు శస్త్ర చికిత్స కాగా మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. ఆయన వెంట కౌన్సిలర్ నారాయణ రెడ్డి, నాయకులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-AII
★ప్రముఖ కార్పొరేట్ కాలేజ్ నందు పని చేయుటకు మార్కెటింగ్ అనుభవంగల యువతీ యువకులు కావలెను. జీతం: 35K+TA, అర్హత: గ్రాడ్యుయేషన్, ఏరియా: కరీంనగర్ మరియు పరిసర ప్రాంతాలవారు సంప్ర: 7731069689.
NT-332611
పేరు మార్చబడినది
ముత్యపు సుచిత్ర W/o. ముత్యపు రమేష్, H.No. 2-3-108/1, మార్కెట్‌రోడ్, మెట్‌పల్లి టౌన్ & మండలం, జగిత్యాల జిల్లా, నా యొక్క పేరు ముత్యపు త్రివేణి W/o. ముత్యపు రమేష్ గా పేరు మార్చబడినది.
CHANGE OF NAME
★Nareddy Sanjeevlu, S/o. Narayana (Old Name), H.No. 5-46/3, Jyothinagar, Sircilla Town & Mandal, my Name and Father Name was changed as Nareddy Sanjeeva Reddy S/o Ranga Reddy (New Name)
NTK-325527
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

జగిత్యాల అర్బన్, ఆగస్టు 6: ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి సూచించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 36వ వార్డులోని తన నివాసంలో నిల్వ ఉన్న నీటిని తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. అలాగే, 8వ వార్డులో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమాల్లో కౌన్సిలర్ వానరాసి మల్లవ్వ, అనుమండ్ల జయశ్రీ, సిరికొండ పద్మ, దాసరి లావణ్య, వైద్యులు, అంగన్వాడీ టీచర్లు, మున్సిపల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పిస్తాం

రాయికల్, ఆగస్టు 6: రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. కళాశాలను మంగళవారం ఆయన సందర్శించి విద్యార్థులు, అధ్యాపకుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాల ఆవరణలో విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి మొక్కలు నాటారు. అంతకు ముందు రాయికల్ పట్టణం, మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. నాయకులు రవీందర్రావు, రాజిరెడ్డి, రమేశ్, తంగెళ్ల రమేశ్, మహిపాల్ రెడ్డి, మహేందర్ గౌడ్, దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల ఉద్యోగుల బదిలీ

మల్యాల, ఆగస్టు 6: కొండగట్టు అంజన్న ఆలయంలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులను దేవాదాయ, ధర్మాధాయ శాఖ కమిషనర్ బదిలీ చేశారు. ఆలయ పర్యవేక్షకుడు జీ శ్రీనివాస్శర్మ, సీనియర్ అసిస్టెంట్లు రాజేశ్వర్రావు, లతాదేవిని వేములవాడ రాజన్న ఆలయానికి, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీరాజంను కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయానికి, సంపత్కుమార్, బండ లక్ష్మారెడ్డి, ఎన్ సత్యనారాయణను వేములవాడ రాజన్న ఆలయానికి బదిలీ చేశారు. వీరి స్థానాల్లోకి పర్యవేక్షకుడిగా హరిహరనాథ్, సీనియర్ అసిస్టెంట్లుగా ఈ భూపతిరెడ్డి, సీహెచ్ అశోక్, జూనియర్ అసిస్టెంట్లుగా తూము శ్రీనివాస్, టీ రవి, ఎస్ నాంపల్లి, కే రాములు బదిలీపై రానున్నారు. బదిలీపై వెళ్తున్న ఉద్యోగులను ఆలయ ఈవో రామకృష్ణారావు సత్కరించగా, అర్చకులు తీర